అంబర్‌పేటలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

■ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ తదితరులు

కాచిగూడ, జనవరి 17:అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నింబోలిఅడ్డాలో రూ.31 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు, రూ.1.50 లక్షలతో నూతన తాగునీటి పైప్‌లైన్ పనులను బుధవారం కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు ప్రారంభించారు. అనంతరం నింబోలిఅడ్డాలోని పలు బస్తీలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల నుంచి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో అంబర్‌పేటను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని అన్ని బస్తీలు, కాలనీల్లో తాగునీటి, డ్రైనేజీ పైప్‌లైన్, రోడ్లను వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో స్థానికులను ప్రధానంగా వేధిస్తున్న నీటి కాలుష్య సమస్య శాశ్వత పరిష్కారంతోపాటు బస్తీ, కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, ఓం ప్రకాశ్ యాదవ్, విజ్ఞన్‌పూరి జలమండలి మేనేజర్ షాకీర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ గురునాథ్, నాయకులు ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, మున్నాసింగ్, బి.కృష్ణాగౌడ్, సుభాశ్‌పటేల్, సత్యేందర్, సరిత, క్షీర్‌సాగర్, శ్రీకాంత్‌యాదవ్, మహేశ్ కుమార్, శేషు, ఆర్.సంతోశ్, భీంరాజ్, రవి యాదవ్, సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోండి

మెహిదీపట్నం, జనవరి 17 : ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ వర ప్రసాద్‌ను ఎమ్మెల్యే కలిసి టోలిచౌకి, మెహిదీపట్నం,రేతిబౌలి, సెవన్‌టూంబ్స్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యల గురించి చర్చించారు. అంతే కాకుండా ఫుట్‌పాత్ వ్యాపారులను ట్రాఫిక్ పోలీసులు వేధించడం ఆపాలని ఎమ్మెల్యే సూచించారు. స్పందించిన ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ వరప్రసాద్ మాట్లాడుతూ.. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కత్తులతో సంచరించిన ఇద్దరికి జైలు శిక్ష

మెహిదీపట్నం, జనవరి 17 : కత్తులతో తిరిగిన ఇద్దరికి న్యాయస్థానం బుధవారం మూడు రోజుల జైలు శిక్ష వేసిందని ఆసిఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాలు.. బోలి చౌకి హకీంపేట్‌లో నివసించే మహ్మద్ అమన్ హుస్సేన్, జేబాబాగ్‌లో నివసించే షేక్ కమాల్‌లు కత్తులతో సంచరిస్తుండగా ఆసిఫ్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. వీరిని బుధవారం అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పర్చగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి చెరో మూడు రోజులపాటు జైలు శిక్షను విధించారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మెడికల్ ఎడ్యుకేషన్‌పై సదస్సు

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి డాక్టర్లు నిత్య విద్యార్థుల్లాగా పని చేయాలని గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మజహరుల్లా అన్నారు. బుధవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్లు, సిబ్బందికి సీఎంఈ కార్యక్రమం నిర్వహించారు.

కుస్తీ వీరుడికి సన్మానం

నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ బజార్‌ఘాట్‌కు చెందిన సయ్యద్ అబు హురెరా తమిళనాడులో జరిగిన 11వ సౌత్ ఇండియా సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ 2023-24లో బంగారు పతకాన్ని సాధించడంతో బుధవారం బస్తీ యువకులు అతడిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షకీల్, షజ్జు, అస్లం పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే

రాంనగర్‌లో పైపులైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జనవరి 17: బస్తీలు, ప్రధాన మార్గాల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టినట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. బుధవారం ఆయన రాంనగర్-చేపల మార్కెట్ ప్రధాన మార్గంలో చేపడుతున్న డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించారు. అనంతరం స్థానికంగా పర్యటించిన ఆయన ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ..బస్తీల్లో, తాగునీరు డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఇటీవల పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి పైపులైన్ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. రాంనగర్-చేపల మార్కెట్ మార్గంలో చాలా కాలంగా ఎదురవుతున్న డ్రైనేజీ లీకేజీ సమస్యను వారం రోజుల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత ముఠా జయసింహ, వి.సుధాకర్‌గుప్త, రవియాదవ్, శివ ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్, భాస్కర్ నేత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరామర్శ.. .

చిక్కడపల్లి,జనవరి17: కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బెస్త గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దేశశివకుమార్ గత వారం గుండెపోటుతో మరణించాడు. బుధవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కరీంనగర్‌లోని శివకుమార్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ నాయకుడు ముఠా నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బషీర్‌బాగ్ కనకదుర్గ ఆలయంలో స్వచ్ఛ అభియాన్

బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో చీపురుపట్టి ఆలయాన్ని పరిశుభ్ర పరుస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ఆలయాన్ని శుభ్రపర్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సుల్తాన్‌బజార్, జనవరి 17 : అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో రాములవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న నేపథ్యంలో 500 ఏండ్ల హిందువుల కల సాకారమవుతున్నదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని కనకదుర్గ ఆలయంలో స్వచ్ఛ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ పరిసరాల్లో చీపురు చేతపట్టి ఊడ్చి చెత్తను ఏరివేశారు. అనంతరం ఆలయ గోపురాలతో పాటు ఆలయంలోని దేవతామూర్తుల విగ్రహాలను నీటితో శుభ్రపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ నుంచి ఈనెల 21వ తేదీ వరకు అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ఆలయాలు, పుణ్య క్షేత్రాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఆలయాలలో స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో పాటు గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాశ్ భీష్వ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హిందీ చిత్రాల విభావరి

ఆలపిస్తున్న గాయకుడు శ్యామ్‌కిశోర్ షిండే

రవీంద్రభారతి, జనవరి 17 : జాతీయ స్థాయిలో జనాదరణ అణిముత్యాల్లాంటి హిందీ చిత్రాల పాటలను గాయకులు శ్రావ్యంగా ఆలపించి ఆహూతులను ఉర్రూతలూగించారు. రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో మెలోడి మ్యూజిక్ ఆర్కెస్ట్రా హిందీ సినీ సంగీత విభావరిని ఘనంగా నిర్వహించారు. దిగ్గజ గాయకులు మహ్మద్ రఫీ, ముఖేష్, కిశోర్‌కుమార్ తదితర అలనాటి గాయకుల పాటలను ప్రముఖ గాయకులు శ్యామ్‌కిశోర్ షిండే, అరుణ్‌దేవ్, ప్రియాంక, సౌమ్యాశర్మ (ముంబై) తదితరులు ప్రేక్షకాదరణ పొందిన విభిన్న రకాల పాటలను వారు ప్రాణం పోసేలా అద్భుతంగా ఆలపించి సభీకులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి.రామనారాయణ శర్మ, శ్రీరామలింగేశర్మ తదితరులు పాల్గొని గాయకులను అభినందించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సన్మానం

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న జెరిపేటి సత్యనారాయణ, ఎత్తిరి అంతయ్య తదితరులు

చిక్కడపల్లి, జనవరి17 : వడ్డెర భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ ఆధ్వర్యంలో బుధవారం బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోదుడు వడ్డే ఓబన్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందకు ట్రస్ట్ సభ్యులు మంత్రిని కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ఎత్తిరి అంతయ్య మాట్లాడారు. వడ్డెరులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, మంత్రి దానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు ఓర్సు కృష్ణయ్య, మక్కల వెంకటేశ్, వంటిపులి శ్రీను, పల్లపు నారాయణ, ముత్యాలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి

కమ్యూనిటీహాల్‌ను సందర్శించిన డివిజన్ కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జనవరి 17 : గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని అశోక్‌నగర్ కల్చరల్, వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. బుధవారం డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ కమ్యూనిటీ హాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక నిధులలో నుంచి రూ.65 లక్షలు మంజూరు చేయడంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకుడు ఎ.వినయ్‌కుమార్, రత్న సాయిచంద్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, సురేశ్, నవీన్‌కుమార్, ఆనంద్‌రావు, ఆకుల అభివషేక్, అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రామ్మూర్తి,సూర్యప్రకాశ్, పద్మావతి, రమేశ్, ఐఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకుడు మృతి

చిక్కడపల్లి, జనవరి17: చిక్కడపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాదగిరి ముదిరాజ్(56) గుండె పోటు రావడంతో మృతి చెందారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, కుమారులు రోహిత్ రాజ్, పీతీ్వరాజ్, రోహన్ రాజ్‌లు ఉన్నారు. విషయం తెలుపుకున్న ఎమెమ్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ తదితరలు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. గురువారం ఆయన అంత్యక్రయలు జరగుతాయని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు పార్టీ నాయకులు కోటేశ్వరరావు, శివకుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

రవీంద్రభారతి, జనవరి 17 : శేరిలింగంపల్లి ఆల్విన్‌కాలనీలో తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని కొందరు దుండగులు తప్పు తాగి విగ్రహాన్ని ధ్వంసం చేశారని, తక్షణమే దుండగులను అరెస్టు చర్యట పరమైన చర్యలు తీసుకోవాలని విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ మాతృసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్, గౌవర అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు మేడ్చల్ జిల్లా పోలీసులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు పోలీసులకు ఫిర్యాదును అందజేసి ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సహించరాని, దుండగులను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను, అధికారులను డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

■ పద్య, కథల సంపుటి ఆవిష్కరణ

పూసల ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ పూసల రజినీ గంగాధర్ రచించిన సామెత కథలు(కథల)సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈకార్యక్రమంలో ప్రముఖ కవి జల్లి విద్యాధరరావు పాల్గొని కథల సంపుటి, పద్య సౌరభం, పద్య సంపుటిలను ఆవిష్కరించారు. సాహితీ కిరణ్ సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బండి శంకరం, విరజానంద, జయప్రకాశ్, పూసల నరేశ్, పులిపర్తి కృష్ణమూర్తి, పెద్దూరి వెంకటదాసు, చక్రవర్తి, బాలగంగాధరయ్య, అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, జనవరి 17

కూలి మృతి

కాచిగూడ,జనవరి 17: మద్యానికి బానిసై ఓ కూలి ఫుట్‌పాత్‌పై మృతి చెందాడు. కాచిగూడ ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరిఖని ప్రాంతానికి చెందిన సిద్ధారెడ్డి కుమారుడు మహిపాల్‌రెడ్డి(40) కూలి పని చేసుకుంటూ, గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. చెప్పల్‌బజార్‌లోని ఎస్వీఎస్ దవాఖాన ఫుట్‌పాత్ సమీపంలో మద్యం సేవించి, అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

షాదుల్లా(ఫైల్)

కాచిగూడ, జనవరి 17: ఇంట్లోంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం గోల్నాక ప్రాంతానికి చెందిన నర్సయ్య కుమారుడు షాదుల్లా(43) వృత్తిరీత్యా వాచ్‌మన్. నెలరోజుల కిందట ఇంట్లోంచి బయటకు వెళ్లిన షాదుల్లా తిరిగి రాకపోవడంతో కలత చెందిన కుటుంబసభ్యులు ఇరుగు, పొరుగు, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో భార్య వెంకటమ్మ బుధవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి ప్రగతి మహా విద్యాలయ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

- 18,19, 20 తేదీల్లో గోల్డెన్ జూబ్లీ కమిటీ ఆధ్వర్యంలో 50 వసంతాల స్వర్ణోత్సవాలు

శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ కళాశాల గో ల్డెన్ జూబ్లీ వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ చీఫ్ ప్యాట్రన్ మహేశ్ ఎన్ పటేల్, వైర్మన్ గోవింద్ దాస్‌షా, కో వైర్మన్ గోపాల్ ఓ పటేల్ తదితరులు

సుల్తాన్‌బజార్, జనవరి 17 :ఎంతో మంది విద్యార్థులను అన్ని రంగాల్లో ఉన్నత స్థానంలో నిలిచేలా తీర్చిదిద్దిన ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాల 50 వసంతాలు పూర్తి చేసుకొని స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధమైంది. ఈ వేడుకలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు గోల్డెన్ జూబ్లీ కమిటీ చీఫ్ ప్యాట్రన్ మహేశ్ ఎస్ పటేల్ పేర్కొన్నారు. బుధవారం హనుమాన్‌టేక్డీలోని ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన స్వర్ణోత్సవ వేడుకల బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1973లో శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 43 మంది విద్యార్థులతో డిగ్రీ కళాశాలను రాజు భగవాన్ దాస్ ప్రారంభించారన్నారు. కాగా ఎంసీ మోడీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ టేక్డీలో 1975లో ఈ భవనంలో ప్రారంభించడం జరిగిందన్నారు .1930లో శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ ఆధ్వర్యంలో నిజాం హయాంలో పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈనెల 18, 19, 20వ తేదీల్లో ఈ స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ వేడుకలకు కళాశాలలో విద్యాభ్యాసం చేసుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఆర్మీలో, పోలీస్ శాఖలోని ఉన్నతాధికారుల స్థానాల్లో, వ్యాపార రంగాల్లో పూర్వ విద్యార్థులు ఉన్నారని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. కామర్స్ విద్యాభ్యాసంలో 1999లో ప్రగతి మహా విద్యాలయ డిగ్రీ కళాశాలకు దేశ వ్యాప్తంగా ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. సుల్తాన్‌బజార్ ఏసీపీ ఏ చిన్న బాల గంగిరెడ్డి, ఓయూ కామర్స్ డిపార్ట్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ వి.అప్పారావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కేంద్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాల, తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రిలు ముఖ్యఅతిథులుగా విచ్చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ జూబ్లీ కమిటీ చైర్మన్ శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ అధ్యక్షుడు గోవింద్ దాస్‌షా, కో చైర్మన్ గుజ రాతి సమాజ్ సంయుక్త కార్యదర్శి, పీఎంవీ కరస్పాండెంట్ గోపాల్ ఓ పటేల్, సలహా దారులు శ్రీ గుజరాతి ప్రగతి సమాజ్ కార్యదర్శి రాహుల్ చెడా, సమాజ్ కోశాధికారి అంబాలాల్ పటేల్, పీఎంవీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జితేన్‌మజేతియా, పీఎంవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భారతి బెన్ పటేల్, పీఎంవీ కన్వీనర్‌లు పీజీ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వైకేఎం నాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ మాధవిలత, టీఈ రాజగోపాలన్, ప్రిన్సిపాల్ నిరూప సింగ్, కోఆర్డినేటర్ అమిత్ సింగ్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ టీపీ సింగ్ పాల్గొన్నారు.

వారం రోజులపాటు సీతారాముల కల్యాణోత్సవాలు

సీతారాముల కల్యాణంలో తాళిఘట్టం ప్రక్రియలో పాలుపంచుకున్న మాధవీలత

చార్మినార్,జనవరి 17:అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని చార్మినార్ సమీపంలోని మామజుమ్లాపాశక్ చార్ కమాన్ సమీపంలో కొలువుతీరిన మహావీర్ దశ్ దేవాలయంలో సీతారాముల వివాహ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 రోజులపాటు నిర్వహించిన తలపెట్టిన సీతారాముల కల్యాణం మొదటిసారిగా చార్మినార్ నియోజకవర్గంలో చేపట్టినట్లు లతా మా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కొంపెల్ల మాధవీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరితా అగర్వాల్, పవన్ మిశ్రా, అనిల్‌బజాజ్, నీరజ్ అగర్వాల్, పంకజ్ అగర్వాల్, గౌరిశంకర్, రేణుసోని, సోహన్ లాల్, విష్ణు సోని, అనూప్ బన్సల్, ముఖేష్ అగర్వాల్ పాల్గొన్నారు.

సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సీతారామాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ ట్రస్టీలు

సుల్తాన్‌బజార్,జనవరి 17 : అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముడి పునఃప్రతిష్ఠ సందర్భంగా రాంకోఠిలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు దివ్యమైన మహోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టీలు మఠం సత్యనారాయణ, కె.సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం రాంకోఠిలోని ఆలయంలో ప్రత్యేక అలంకరణల మధ్య శ్రీరాముడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రమేశ్ కుమార్ బంగ్, ఆలయ ట్రస్టీలు అశోక్ పవార్, రత్నేష్, జైరాజ్, ప్రదీప్, రమేశ్, కమలాకరశాస్త్రి, నిలేష్ మహారాజ్ పాల్గొన్నారు.

శ్రీమత్ సుందరకాండ కార్యసిద్ధి హోమం

చిక్కడపల్లి, జనవరి17 : చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు అష్టోత్తర శత హనుమాన్ చాలీసా సహిత శ్రీమత్ సుందరకాండ కార్యసిద్ధి హోమం నిర్వహించనున్నట్లు దేవాలయం కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాధం, ప్రధాన అర్చకులు బుగ్గా లక్ష్మీ పతిశర్మ తెలిపారు.

టప్పాచబుత్రాలో యువకుడి అదృశ్యం

సాయిదీపక్(ఫైల్)

కార్వాన్, జనవరి17 : ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన టప్పాచబుత్రా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శ్రీనివాస్ తెలిపిన ప్రకారం..టప్పాచబుత్రా కుమ్మర్ వాడిలోని నర్సింహస్వామి ఆలయం సమీపంలో నివసించే మున్నూరు ఆంజనేయులుకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా, గత నెల డిసెంబర్ 24న ఆంజనేయులు భార్యతో కలిసి ఆలయానికి వెళ్లాడు. ఇదే సమయంలో అతని పెద్ద కొడుకు సాయి దీపక్(22) ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో ఆంజనేయులు తెలిసిన వారి బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సాయిదీపక్ ఆచూకీ తెలిసిన వారు 8712568 955లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

మైసమ్మ ఆలయంలో స్వచ్ఛ కార్యక్రమం

గోల్నాక, జనవరి 17 : గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీమైసమ్మ ఆలయంలో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జైస్వాల్ గార్డెన్ అధ్యక్షుడు, కరసేవకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆలయం ఆవరణలో పేరుకు పోయిన చెత్త వ్యర్థాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు సత్యం, గోపీ, ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.రమేశ్ గౌడ్, ప్రసన్నాంజనేయులు, రామాగౌడ్, మధుసూదన్‌చారి, వినోద్‌కుమార్, అనిల్‌చారి, సురేందర్, శ్రీహరిచారి, లక్ష్మీకాంత్ గౌడ్, విజయ్ బాబు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో శుభ్రం చేస్తున్న కమిటీ ప్రతినిధులు

'గురుకుల' భర్తీలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలి

ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

కవాడిగూడ, జనవరి 17: గురుకుల బోర్డు వెలువరించిన అన్ని నోటిఫికేషన్లలో సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలు చేయాలని గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులు శ్రీను కొండ్రపల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ధర్నా కార్యక